393) నాట

ప॥ విష్ణు డొక్కడే విశ్వాత్ముఁడు।వైష్ణవమే సర్వంబును॥

చ॥ పరమేష్టి సేయు బ్రహ్మాండసృష్టియు।హరునిలోనిసంహారశక్తి।
పరగగ నింద్రునిపరిపాలనమును।అరసిజూడ శ్రీహరిమహిమ॥

చ॥ యిలబంచభూతములలో గుణములు।అల నవగ్రహ విహారములు।
తలకొను కాలత్రయధర్మంబును।అలరగ నారాయణునిమహిమలే॥

చ॥ అంతటగలమాయావిలాసములు।పొంత బరమపదభోగములు।
మంతుకునెక్కిన మరిసమస్తమును।యింతయు శ్రీవేంకటేశుమహిమలే॥